ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించుకుందాం

మణుగూరు(టౌన్), ఫిబ్రవరి 12(ఆంధ్రప్రభ): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ అభ్యర్థిని గెలిపించుకుందామని బీజేపి మాజీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎన్నికల పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బీజేపి కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం - నల్గొండ - వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై పినపాక నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... దేశంలో బీజేపి ప్రభుత్వం ప్రజారంజక పాలనను ప్రజలకు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జ్ ప్రభాకర్‌రెడ్డి

అందిస్తోందన్నారు. ఇటీవలే పార్లమెంట్ సమావేశాల్లో ప్రజాసంక్షేమం కోసమానికి ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని, బడ్జెట్‌కు ప్రజల నుండి హర్షం వ్యక్తమైందన్నారు. త్వరలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు ప్రతీ కార్యకర్త శ్రమించాలన్నారు. ఈ సమావేశంలో బీజేపి రాష్ట్ర నాయకులు జంపన సీతారామరాజు, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు పున్నం భిక్షపతి, నాయకులు కుంజా రామకృష్ణ, పట్టా భిక్షపతి, ఈసాల వెంకటేశ్వర్లు,బోగి చందర్‌రావు, దాట్ల రామకృష్ణా రాజు, కామసాని వీర మదుసూధన్, ముత్యాల వెంకటేశ్వర్లు, మీసాల దుర్గారావు, తెలగాని రవికుమార్, సాంబశివరావు, బత్తిని సాంబ, రావులపల్లి వెంకటేశ్వర్లు, చింతల శ్రీరామ్, గంట హరిప్రసాద్, దాచేపల్లి అశోక్, కుంట భద్రయ్య, కుంజ సాంబశివరావు పాల్గొన్నారు.

ఐటీఐ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మణుగూరు, ఫిబ్రవరి 12(ఆంధ్రప్రభ): మండలంలోని ముత్యాలమ్మనగర్ గ్రామపంచాయితీ పరిధిలో గల మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో బుధవారం విద్యార్థులకు ఇంపాక్ట్ వారి ఆధ్వర్యంలో పర్సనాలిటీ డెవలప్మెంట్ అండ్ కెరీర్‌గైడెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ రీజినల్ కోఆర్డినేటర్ పప్పుల శాంతి కుమార్, ట్రైనర్ సునీత, వెంకటేశ్వర్లు లు విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని ఎలా పెంపొందించుకోవాలి, విద్యార్థుల్లో కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఎలా పెంపొందించుకోవాలని అనే విషయాలపై అవగాహన కల్పించి వివరించారు. నేటి యువత భవిష్యత్తును గురించి ఆలోచించకుండా వ్యసనాలకు లోనై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. విద్యార్థులు చదువుతున్న కోర్సులకు అనుగుణంగా స్కిల్స్ పెంపొందించుకోవాలన్నారు. వృత్తి నైపుణ్యాలను పెంపొంది ంచుకోవాలన్నారు. అప్పుడే భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటారన్నారు. ప్రతి విద్యార్థి తమ కెరీర్‌ను సన్మార్గంలో నడిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్, టిఓ జి రవి, సూపరింటెండెంట్ డివిన్ జ్యోతి రాణి, ఏటీవోలు జీవీ కృష్ణారావు , ఏ నరసయ్య, గోపాల్, నాయుడు, శ్రీనివాసరావు, పూర్ణచందర్‌రావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కార్మికుల డిమాండ్

ములకలపల్లి, పిబ్రవరి 12(ఆంధ్రప్ర) : ములకలపల్లి మండలంలోని ములకలపల్లి పెద్ద పంచాయతీ అవ్వడంతో ములకలపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్ కి పనికి తగ్గ వేతనం 18,500 రుపాయలు ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి గంటా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రం లోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అతిపెద్ద పంచాయతీలుగా రెండు పంచాయితీలు ఉన్నాయని ఆయా పంచాయితీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులందరికీ మున్సిపాలిటీలోని వర్కర్స్ కు ఇచ్చే విధంగా వేతనం 18,500 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించి ఇవ్వాలన్నారు. మండల పరిధిలోని అనేక ప్రభుత్వ సంస్థలు,

మాట్లాడుతున్న సీఐటీయూ మండల కార్యదర్శి గంటా శ్రీనివాసరావు

ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల,ఇతర ప్రైవేటు ప్రభుత్వ సంస్థల్లో ఎటువంటి కార్యక్రమాలు జరిగిన గ్రామ పంచాయతీ కార్మికులతో పని చేయించుకూంటున్నారు. ఉదయం 5 గంటలకు బయలుదేరి సాయంత్రం వరకు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడు తుందని, రోజుకు 12 గంటల పని చేస్తున్నామని, ఇదే పరిస్థితి ముందు ముందు ఏర్పడితే కార్మికులు అనారోగ్యాల బారిన పడి అనేక అంటూ వ్యాధులు ఇతర వ్యాధు లకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నా రు. పని భారం పెరిగి గ్రామ పంచాయతీ కార్మికుల్లో రక్తహీనత ఏర్పడు తుంద న్నాం రు. ములకలపల్లి గ్రామపం చాయ కార్మికులకు పనికి తగ్గ వేతనం ఇవ్వకపోతే కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చ రించా రు. ఈ కార్యక్రమంలో గ్రామప ం చాయతీ వర్కర్స్ యూనియన్ మం డల అధ్యక్షుడు చిక్కుల శ్రీనివాసరావు, వర్క రుక్మధ రావు, మేకల రమేష్, కొక్కెర గడ్డ సతీష్, పస ంపులేటి వెంకటేశ్వర్లు, మారో జు రాజు, బి. వెంకన్న, పాల్గొన్నారు.

శ్రీరాముడి సన్నిదిలో హరిప్రసాద్

బూర్గంపాడు, ఫిబ్రవరి 12(ఆంధ్రప్రభ): సారపాక ఐటిసి పిఎస్పీడీలో ఇటీవల జరిగిన గుర్తింపు ఎన్నికల్లో భారీ విద్య నమోదు చేసుకున్న టిఎన్‌టియుసి అధ్యక్షులు కనకవెండల హరిప్రసాద్ బుధవారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సత్యవ్రత శర్మ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్ సిరి పురపు స్వప్న, కర్రీ రాజేంద్రప్రసాద్, సతీష్ రెడ్డి, గోనెల సర్వేశ్వర రావు ,చంద్రశేఖర్ రెడ్డి, బొల్లు నాగేశ్వర రావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకుంటున్న హరిప్రసాద్

హామీలను నెరవేర్చే వరకు పోరాడుతూనే ఉంటాం

కొత్తగూడెం, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్యలు అన్నారు. బుధవారం పాల్వంచలో ఇఫ్టూ ఆధ్వర్యంలో నటరాజ్ సెంటర్‌లో కార్మికులతో ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్నా ఇప్పటివరకు ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని ఆరోపించారు. ఈ జిల్లాలో ప్రారంభమైన సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇక్కడ రైతులకు ఇవ్వకుండా ముగ్గురు మంత్రులు పక్క జిల్లాకు మళ్ళించడంలో అంతర్యం ఏమిటో చెప్పాలని వారి ప్రశ్నించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరగలేదని, రైతు భరోసా రాలేదని, కౌలు రైతుల ఊసే లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్

మాట్లాడుతున్న మధు

ప్రభు త్వం ఇచ్చిన ఈ 420 హామీలకై ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టామని, అన్ని వర్గాల ప్రజలు హాజరై జప్రయదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌని నాగేశ్వరరావు, సోమ వినోద, వెంకటేశ్వర్లు, వై. శ్రీనివాస్, రాజేష్, మల్లేష్, సంపత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

బంగారు ఆభరణాలైన తనఖా ఉంచిన ఆస్తుల యొక్క ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఖాతాలలో తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క బహిరంగ వేలం దిగువ పేర్కొనబడిన శాఖ వద్ద యాక్సిస్ బ్యాంక్ ద్వారా నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు హామీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు ("గోల్డ్ లోన్ సౌకర్యం") తనఖా ఉంచుటపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సౌకర్యం పొందారు. పొందిన బంగారు రుణ సౌకర్యం నిమిత్తం వారు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించుటకు రుణగ్రహీతలు / గ్యారంటార్లకు తెలుపుతూ రుణగ్రహీతలు / గ్యారంటార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి. రుణగ్రహీతలు/గ్యారంటార్లు చెల్లించవలసిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంకు వారు తనఖా ఉంచిన వాటిని స్వాధీనపర్చుకుని మరియు **"ఎక్కడ ఉన్నదీ అక్కడ అలాగే, "ఉన్నది ఉన్నట్లుగానే", "అక్కడ ఏది ఉంటే అలాగే" మరియు "ఎటువంటి రుణబాధ్యత లేకుండా" 24 ఫిబ్రవరి 2025 (శనివారం)న మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30** (ఇ-వేలం సమయం) వరకు దిగువ ఆస్తి షెడ్యూలులో మరింత ప్రత్యేకంగా పేర్కొనబడిన తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించారు.

రుణగ్రహీతలు మరియు చెల్లించవలసిన బకాయి మొత్తం యొక్క వివరాలు

క్ర. సం.	శాఖ పేరు	రుణఖాతా నెంబరు	ఖాతాదారు పేరు	చెల్లించవలసిన మొత్తం బకాయి	డిమాండ్ నోటీసు తేది	స్థూల బరువు	నికర బరువు
1	ఖమ్మం	XXXXXXXXX7754	గద్దె విజయ కుమార్	115891	25-అక్టోబర్-24	34.8	31.3
2	కొత్తగూడెం	XXXXXXXXX2334	పెద్ది స్వర్ణరేఖ	95387	04-నవంబర్-24	20	19.5
3	ఇల్లందు టిజ	XXXXXXXXX2291	గడ్డం నవీన్‌కుమార్	255680.17	20-నవంబర్-24	65.7	58.6

ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా తొలగించుటకు / వేలం తేదీ మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ వారు అధికారం కలిగి ఉన్నారు.
మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 మధ్య (సమయం) ఆన్‌లైన్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) లో నిర్వహించబడును. వివరణాత్మక నియమ నిబంధనల కొరకు, దయచేసి ఇవ్వబడిన వెబ్‌సైట్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) నకు దయచేసి లాగాన్‌కండి.

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

కార్మికులకు పాత వేతనాలు చెల్లించాలి

లక్ష్మీదేవి పల్లి, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ) : మండలంలో గత పది రోజులు సమ్మె చేసిన ఆరు పంచాయితీ కార్మికుల జీతాలు చెల్లించే విషయంలో సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి బృందం హైదరాబాదులో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌ని కలిసి పాత వేతనాలు చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి డి. వీరన్న మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో 1వ తేదీ నుండి 11 వ తారీకు వరకు పాత జీతాలు చెల్లించాలని కోరుతూ ఆరు గ్రామపంచాయతీలో కార్మికులు సమ్మె చేయడం జరిగిందన్నారు. పాత జీతాలు ఇవ్వాలని 51వ జీవో అమలు చేయకుండా గతంలో మాదిరిగానే కేటగిర్ల వారీగా కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరారు. స్పందించిన డిప్యూటీ కమిషనర్ జిల్లా పంచాయితీ

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అధికారి తో మాట్లాడి త్వరలోనే కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సతీష్, అశోక్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **27 ఫిబ్రవరి, 2025**న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942513160	పులి జశ్వంత్	తండ్రి వెంకటనారాయణ	8-2-13, సత్యభాస్కర, దైతార్, మణుగూరు మండలం, మణుగూరు, మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ 507117	27-09-2024	1,30,158.87
2.	జూబ్లీహిల్స్	103942513216	పులి వి.కుమారి	తండ్రి రాములు	8-2-13, సాయిరామ రైస్ కిరాణా జనరల్ స్టోర్స్ మణుగూరు మణుగూరు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ 507117	03-10-2024	11,07,240.82

వేలం తేది : 27 ఫిబ్రవరి 2025న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్